# తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం

మెరీనా ఆవరణం, చెన్నై - 600005

## ఆహ్వానం

## సృజనాత్మక సాహిత్య కార్యశాల (కవిత్వం, కథ)

**23, 24, 25 జనవరి 2023**

**వేదిక : తెలుగు శాఖ, శ్రీ కోరాడ రామకృష్ణయ్య ప్రాంగణం, మెరీనా ఆవరణం, చెన్నై**

నాకవిత్వ మధర్మాయ వ్యాధయే దండనాయ వా!
కుకవిత్వం పున: సాక్షాన్మృతి రాహుర్మనీషిణ:!!

– భామహుడు, కావ్యాలంకారం, 7వ శతాబ్దం

(నువ్వు కవిత్వం రాయకపోతే అది నీ తప్పు కాదు. నీకు జబ్బుచేయదు, నిన్నెవరూ తిట్టరు, కొట్టరు, కానీ చెడు కవిత్వం రాస్తే నువ్వు తప్పకుండా నీ పాఠకులను చంపినవాడి వవుతావు)

అది కవిత్వమైనా, కథైనా, మరే సృజనాత్మక ప్రక్రియ అయినా, ఆ రచనా కళను ప్రతి ఒక్కరు రాయాలనే నియమం ఏమిలేదు కానీ, రాస్తే బాధ్యతాయుతంగా మరియు ఆ ప్రక్రియా లక్షణాలను అనుసరిస్తూ రచనలు చేయాలన్నది ప్రాథమిక నియమం.

నేడు ఎందరో యువ కవులు, రచయితలు వారి వారి స్థాయిలలో రచనలు చేయడం మనం చూస్తూనే ఉన్నాం. ఈ లక్షణాన్ని ప్రతి ఒక్కరు అభినందించవలసిందే. ఒక రచన సమాజంలోకి ప్రవేశించిందంటే ఒక నూతన చైతన్యం సమాజానికి అందించినట్లే. అయితే ఈ చైతన్యాన్ని అందించిన వారు ఎంతో బాధ్యతతో కూడి ఉంటే సమాజానికి ఇంకా ఎంతో మేలు చేకూర్చినవారు అవుతారని మా భావన. ఎందరో కవులు, రచయితలు సృజనాత్మక రచనలను చేయాలనే ఆసక్తితో ఎన్నో కష్టాలుపడి రచనలు చేస్తున్నారు. ఇక మరి కొందరు అయితే రాయాలనే ఆసక్తి ఉన్నా ఎలా మొదలు పెట్టాలో అర్థంకాక, అయోమయంలో ఉన్నారు. అటువంటి వారి కోసం వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేసి, వారి లక్ష్యాన్ని చేరుకోవడంలో సహకరించాలని, ఆసక్తి గల యువ కవులను, రచయితలను, విద్యార్థులను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతో తెలుగుశాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం ఈ కార్యశాలకు శ్రీకారం చుట్టింది.

మద్రాసు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ ఇప్పటికే సాహిత్యంలో అనేక వైవిధ్యమైన కార్యక్రమాలు నిర్వహించుకుంటూ పలువురికి బాసటగా నిలుస్తుంది. ఇప్పటి వరకు ఎన్నో జాతీయ, అంతర్జాతీయ సదస్సులు, ఉగాది మరియు 24 గంటల కవి సమ్మేళనాలు, పుస్తకావిష్కరణలు, సాహిత్య ఉపన్యాసాలు, పురస్కారాల సభలు, అష్టావధానాలు ఇలా ఎన్నో విజయవంతంగా నిర్వహించబడ్డాయి.

ప్రస్తుతం సాహితీ వేత్తల జయంత్యుత్సవాలు సందర్భంగా 'సాహిత్యకారుల జీవనచిత్రాలు' శీర్షికతో నిరంతరం సాహితీ ఉపన్యాసాలు, ధర్మనిధి ఉపన్యాసాలు, సదస్సులు, కార్యశాలలు ఇలా ఎన్నో విలక్షణమైన సాహిత్య, సాంస్కృతిక కార్యక్రమాలను మీ అందరి సహకారంతో విజయవంతగా నిర్వహిస్తూనే ఉంది. అలాగే నూతన కార్యక్రమాలను చైతన్య దృక్పథంతో ఎప్పటికప్పుడు శ్రీకారం చుడుతుంది.

నేడు సమకాలీన సాహిత్యంలో కవిత్వం, కథ ప్రక్రియలకు విశేషమైన ఆదరణ ఉంది. దానిలో భాగంగానే ఈ సృజనాత్మక సాహిత్య కార్యశాలను నిర్వహించి కొత్త కవులను, రచయితలను ప్రోత్సహించాలని, వారికి ఈ ప్రక్రియల ఆవశ్యకత, లక్ష్యం, రచనా విధానాలు, దానిలోని మెళకువలు, ఇలా అనేకమైన అంశాల మీద నిష్ణాతులైన వ్యక్తుల చేత శిక్షణ, పర్యవేక్షణలో మూడు రోజుల పాటు కవిత్వం, కథా కార్యశాలను మద్రాసు విశ్వవిద్యాలయం, తెలుగుశాఖ ఏర్పాటు చేసింది.

కవులు, రచయితులు, విద్యార్థులు, ఉత్సాహవంతులు ఎవరైనా సరే వయస్సుతో నిమిత్తం లేకుండా కవిత్వం, కథా రచనలను విలక్షణంగా చేయాలనే ఆసక్తి ఉన్నవారు ఈ కార్యశాలలో పాల్గొనవచ్చు.

ఈ కార్యశాలకు పరిమిత సంఖ్యలో అభ్యర్థులను దరఖాస్తుల ద్వారా ఎంపిక చేయబడుతుంది. ఎంపికలో తుది నిర్ణయం నిర్వాహకులదే. ఆసక్తి కలిగినవారు మీ పేరు, ఇతర వివరాలతో దరఖాస్తులను ఆహ్వానిస్తుంది.

### సృజనాత్మక సాహిత్య (కవిత్వం – కథ) కార్యశాల లక్ష్యాలు :

1. సృజనాత్మకత రచనల ఔన్నత్యం, ఔదార్యం తెలియజేయడం,
2. కవిత్వం, కథలు ఎలా రాయాలో వివరించడం,
3. రాసే రచనలలోని దోషాలను సవరించి, మెళకువలను సూచించడం,
4. యువకవులను, రచయితలను ప్రోత్సహిస్తూ రచనా నైపుణ్యాలను పెంపొందింప చేయడం,
5. బాధ్యత గలిగిన కవులుగా, రచయితలుగా ఎదగడానికి సహకరించడం.

### ముఖ్యమైన తేదీలు :

1. కార్యశాల నిర్వహించే తేదీలు ` 23, 24, 25 జనవరి, 2023
2. దరఖాస్తు ద్వారా పేరును నమోదు చేసుకునే ఆఖరి తేది 30, డిసెంబర్, 2022
   (చివరి తేదీ తర్వాత వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవు)
3. దరఖాస్తును స్క్యాన్ చేసి, drvistali@gmail.com మెయిల్ చేయాలి.

### కార్యశాల ప్రవేశ రుసుము

ప్రవేశ రుసుము (మధ్యాహ్న భోజనంతో) :రూ॥ 500/-
మూడు రోజుల వసతి మరియు భోజనంతో కలిపి :రూ॥ 2000/-

ఇతర వివరాల కోసం ఈ కింది నంబర్లకు ఫోను చేయవచ్చును.

ఆచార్య విస్తాలి శంకర రావు –9445203041
డా॥ పాండురంగం కాళియప్ప –9701869674
డా॥ మాదా శంకర బాబు –7200685477

### గమనిక :

1. అభ్యర్థులు ప్రయాణ సౌకర్యాలు వారే ఏర్పాటు చేసుకోవాలి.
2. అభ్యర్థులు నిర్వాహకుల సూచనలు తప్పకుండా పాటించాలి. దానికి అంగీకార పత్రం కూడా జతచేయాలి.


DEPARTMENT OF TELUGU 95 YEARS UNIVERSITY OF MADRAS

తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం

మెరీనా ఆవరణం, చెన్నై - 600005

# తెలుగు శాఖ, మద్రాసు విశ్వవిద్యాలయం

మెరీనా ఆవరణం, చెన్నై - 600005

## సృజనాత్మక సాహిత్య కార్యశాల (కవిత్వం, కథ)

## 23, 24, 25 జనవరి 2023

### దరఖాస్తు పత్రం

అభ్యర్థి ఫోటో

1. పేరు :
2. తల్లిదండ్రులు :
3. పుట్టిన తేది :
4. విద్యార్హతలు :
5. మాతృభాష :
6. చిరునామా :

7. ఫోన్ నెంబర్ :

   మెయిల్ ఐడి :

8. సృజనాత్మక రచనలు చేసి ఉంటే వాటి వివరాలు :

తేది :

అభ్యర్థి సంతకం

గమనిక : అభ్యర్థులు నిర్వాహకుల సూచనలు తప్పకుండా పాటించాలి. దానికి అంగీకార పత్రం కూడా దరఖాస్తుతో పాటు జతచేయవలసి ఉంటుంది.